జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, మార్చి 16, 2024 పేజీలు : 8



# కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తా

- మెడికల్ కాలేజ్ ను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం
- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- 150 కోట్ల అంచనాతో మెడికల్ కాలేజ్ భవనంకు శంకుస్థాపన

కరీంనగర్, మార్చి 15, (ప్రజా జ్యోతి): తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో ఎమ్మెల్యేల సహకారంతో అగ్రభాగాన నిలుపుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎనిమిది మంది ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. గతంలో జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని తాను పోరాటం చేశానని పేర్కొన్నారు. అనంతరం సర్కారు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిందని చెప్పారు. రాజకీయాల కతీతంగా మెడికల్ కాలేజ్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని రకాల వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్య వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని పేర్కొన్నారు. విద్యాపరంగా కరీంనగర్ జిల్లాను ముందుంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్,

మిగతా 2లో..

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ లాభ నష్టాలపై అవగాహన కల్పించాలి



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -15: వినియోగదారులు తమ హక్కులతో పాటు బాధ్యతలను తెలిసి ఉండాలనీ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఆధునిక కాలంలో నూతనంగా ఏర్పడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి సమర్థవంతంగా, జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాంకు, వ్యక్తిగత వివరాలను, ఓటిపి లను ఎవరికి షేర్ చేయకూడదని, ఇలా చేయడం వల్ల ప్రస్తుత

మిగతా 2లో..

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- వినియోగదారులు హక్కులతో పాటు బాధ్యతలను తెలిసి ఉండాలి
- వినియోగదారుల ఆలోచనా విధానంలో మార్పు రావాలి
- వస్తువుల కొనుగోలు సమయంలో వస్తువు ధర, నాణ్యతను పరిశీలించాలి
- సేవా లోపం, వస్తు లోపం జరిగినప్పుడు నష్ట పరిహారం పొందవచ్చు
- కొన్న వస్తువులకు సరి అయిన బిల్లు తీసుకున్నప్పుడు నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుంది
- ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



## ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఎల్వి ప్రసాద్ కంటి పరీక్షా కేంద్రం ప్రారంభించిన ఆది శ్రీనివాస్

వేములవాడ, మార్చి 15, (ప్రజాజ్యోతి): ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటుచేసిన ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కంటి పరీక్ష కేంద్రన్ని శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ భింగి మహేష్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు ఉచితంగా కంటి పరీక్షలు అందించడం అభినందనీయమని, వేములవాడ పట్టణ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగంగా పడుతుందని వారన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాని

మిగతా 2లో..

## 10వ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహణ
- పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతించరాదు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య బృందం అందుబాటులో ఉండాలి
- పరీక్షల దృష్ట్యా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలి
- పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజాజ్యోతి), మార్చి -15: జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవితో కలిసి సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2

మిగతా 2లో..





### తబిత సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), మార్చి –15: రామగుండంలో ఉన్న తబిత సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం పరిశీలించారు. శుక్రవారం రామగుండంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తబిత సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి, పిల్లలను వారి ఆశయాలను, దినచర్య వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఉల్లాస వాతావరణంలో చదువుకోవాలని, చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మనకు జీవితంలో అనేక కష్టాలు, బాధలు వస్తాయని, వాటిని అధిగమించి ధైర్యంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తా

మొదటిపేజీ తరువాయి..
జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, కొత్తపెల్లి మున్సిపాలిటీ చైర్మన్ రుద్ర రాజు, ఎంపీపీ పిల్లి శ్రీలత, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం**

కొత్తపల్లి మండలం ఖాజీపూర్ (సాయి నగర్)లో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను మంత్రికి విన్నవించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పంటలకు విద్యుత్తును అంతరాయం లేకుండా అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డిఓ కే మహేశ్వర్, ఎంపీపీ పిల్లి శ్రీలత, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



మొదటిపేజీ తరువాయి..
సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు అన్నారం శ్రీనివాస్, సుమన్, సంద్రగిరి శ్రీనివాస్, గూడూరి మధు, చిలుక రమేష్, కనికరపు రాకేష్, కోలకని రాజు, నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ లాభ నష్టాలపై
# అవగాహన కల్పించాలి



మొదటిపేజీ తరువాయి...
కాలంలో సైబర్ క్రైమ్, మోసపూరితమైన చర్యలు,కేసులు అత్యధికంగా నమోదు అవుతున్నాయని అన్నారు. మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, తప్పనిసరిగా సరి అయిన బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మనం జాగ్రత్తగా లేకుంటేనే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలని, జాగ్రత్తలు పాటించి మోసపోయిన సందర్భంలో అట్టి వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.తూకంలో మోసాలపై స్థానికంగా ఉన్న తూనికలు, కొలతల శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేయాలని,వారు చర్యలు తీసుకోని సందర్భంలో వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మొబైల్ ఓటీపీ షేరింగ్, గేమ్ యాప్స్, ముఖ్యంగా పిల్లలు మొబైల్ ఫోన్ ఉపయోగించేటప్పుడు పరిశీలించడం, వినియోగదారుల హక్కులు, రక్షణ చట్టాలపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లైతే భవిష్యత్తులో వారు మోసపోకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలిపారు. అనంతరం తెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తౌటం చేతన సోనీ,రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ కుంట, పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్,జిల్లా లీగల్ మెట్రాలజి ఇన్స్పెక్టర్ కె.వి శ్వేశ్వర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ, 2019 వినియోగదారులచట్టం ప్రకారం సీ.సీ.పీ.ఏ. (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ), సి.డి.ఆర్.సి (కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమిషన్)లు వినియోగదారులకు హాని, నష్టం జరిగినపుడు రక్షణ, చట్టబద్ధత కలిగిస్తాయని అన్నారు. వినియోగదారులు మోసపోకుండా, మోస పోయిన సందర్భంలో తీసుకోవల్సిన అంశాలపై సంభందిత అధికారులు ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ రూపొందించిన కరపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, డివైఎస్.ఓ.సురేష్,ఆర్.టీ.వో. రంగారావు,ఎల్.డి.ఎం.వెంకటేష్, వివిధ శాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 10వ తరగతి పరీక్షలు
# కట్టుదిట్టంగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి..
వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని , జిల్లా వ్యాప్తంగా 7,728 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, వీరి కోసం 45 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రాన్ని ముందస్తుగా పరిశీలించి విద్యార్థులకు అవసరమైన వసతులను చెక్ చేసుకోవాలని, ప్రతీ పరీక్షా కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్, సిబ్బంది తనిఖీ చేయాలని, విద్యార్థుల సీటింగ్ ఆరెంజ్మెంట్ ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సీటింగ్ ఆరెంజ్మెంట్ వివరాలను అందరికి తెలిసేలా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, సైన్స్ పరీక్ష మాత్రం మార్చి 26, 28 తేదీలలో ఉదయం 9-30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం



నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని , పరీక్షకు అరగంట ముందు పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్ సైట్ bse.telangana.gov.in లో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్ లో త్రాగునీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని, ఈ నిబంధన విద్యార్థులకు, పరీక్ష నిర్వహిస్తున్న సిబ్బందికి అందరికీ వర్తిస్తుందని, పరీక్ష హాల్ లోపలికి ఎవ్వరూ సెల్ఫోన్ తీసుకొని వెళ్లవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం లోనికి అనుమతించే ముందు విద్యార్థులను తనిఖీ చేసేందుకు అవసరమైన మేర సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష జరుగుతున్నప్పుడు ఫ్లైయింగ్ స్క్వాడ్ చే తనిఖీలు నిర్వహించాలని, ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులతో వైద్య బృందం అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఎక్కడా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల సమీపంలో గల జిరాక్స్ షాపులను పరీక్షా సమయంలో మూసివేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.



## రాజన్న సేవలో ఐఏఎస్ పి కాత్యాయని

వేములవాడ, మార్చి 15, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ పి కాత్యాయని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనము అనంతరం నాగిరెడ్డి పండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతి రావు లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 15 :ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10,000 మంది బీసీ (A,B,D)అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్ లైన్ లో WWW.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మరిన్నీ వివరాలకు 040-24071178, 040-27077929 సంప్రదించాలని సూచించారు.

## అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీలకు శ్రీమంతం అన్న ప్రాసన కార్యక్రమం



బీరుపూర్, మార్చి 15 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ రేకులపల్లి గ్రామంలో 1,2 అంగన్వాడీ సెంటర్లలో జాతీయ పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం అన్న ప్రాసన చేశారు. ప్రైమరీ స్కూల్ పిల్లలకు పోషకాహారంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచనలో పాల్గొన్న పిల్లలకు బుక్స్ పెన్నులు పంచి పెట్టారు. తల్లులకు పిల్లల బరువుల గురించి పాటించవలసిన జాగ్రత్తలు పరిసరాలు పరిశుభ్రతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ నీలిమ అంగన్వాడి టీచర్స్ సుమలత, రేవతి, స్కూలు ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణ్, సిరిచందన హెల్త్ సిబ్బంది జ్యోతి, సువర్ణదీప, అంగన్వాడి సహాయకులు సుగుణ, రాజన్న, తల్లులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు

**విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలి**
**తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గర్వపడే విధంగా పదో తరగతి పరీక్షల్లో ఫలితాలు సాధించాలి**
**పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ బహుకరణ**
**హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వోడితల ప్రణవ్**





హుజురాబాద్ / ప్రజా జ్యోతి : చదువుకు పేదరికం కాదని, చదువుకోడానికి ముందుకు వస్తే సహకరించడానికి మేము ఉన్నామని, కలుషితం లేని మంచినీరు తాగడం కోసం పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ త్వరలోనే అందజేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు పరీక్ష ప్యాడ్ల పెన్నుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రణవ్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల బాగుకోసం పరీక్ష సామాగ్రి ఇవ్వడానికి ముందుకు వచ్చిన సరిత జైపాల్ రెడ్డి ల దాన గుణం అభినందనీయమని అన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు కుటుంబానికి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన సూచించారు. అన్నివేళలా విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తరపున అదురపు గదుల నిర్మాణం కొరకు నిధులు కూడా మంజూరు చేస్తామని, పాఠశాలకు ఎలాంటి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం హుజరాబాద్ ఎం ఈ ఓ కేతిరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 10/10 మార్కులు సాధిస్తే తన వంతుగా ప్రోత్సాహం బహుమతి కింద 5116 రూపాయలు ప్రతి విద్యార్థికి అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఇ.ఓ. వెంకట నరసింహారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడు సమ్మి రెడ్డి , బాలికల జిల్లా ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి తిరుమల. జయన్న ఫౌండేషన్ పరీక్ష ప్యాడ్ల దాతలు సరిత జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ సింగపూర్ రిటైర్డ్ హేడ్మాస్టర్ .రత్నం,కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, యేముల పుష్పలత. కిరణ్, తో పాటు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గాయత్రి డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం**
**కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు**






జమ్మికుంట, మార్చి15( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుపై ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలు రూపొందిస్తూ జిల్లా స్థాయి డిగ్రీ కళాశాలకు దీటుగా గాయత్రి కళాశాలలో అన్ని రకాలుగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా క్రీడలు, పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తూ ప్రత్యేక అవగాహన కల్పించేందుకు ఎప్పటికప్పుడు ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ప్రిన్సిపాల్ సర్దన కుమారస్వామి మాట్లాడుతూ గాయత్రి కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగులు గా స్థిరపడ్డారని అన్నారు. ఇంటర్వ్యూలలో 70% మంది విద్యార్థులు ఎంపిక అవ్వడం జరిగినదని, ప్రస్తుతం చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు సైతం రానున్న రోజుల్లో క్యాంపస్ ఇంటర్వ్యూ ద్వారా ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును అందజేసే బాధ్యత తమదే అని తెలిపారు.. అనంతరం విద్యార్థులు జానపద, సినిమా పాటలకు విద్యార్థుల డ్యాన్సులు అందరిని అలరించాయి.. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు..గత విద్యా సంవత్సరంలో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బహుమతి ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజిబాబు, రమేష్, సాగర్, చంద్రయ్య, కరుణ, భాస్కర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జమీందారు వ్యవస్థతోనే నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలే

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కథలాపూర్, మార్చి 15(ప్రజాజ్యోతి): వేములవాడ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే జమీందారు వ్యవస్థతోనే నియోజకవర్గం అభివృద్ధి నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దుయ్యబట్టారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి గూర్చి పట్టించుకున్నపాపాన పోలేదని అన్నారు. శుక్రవారం మండలంలోని దుంపేట, దులురు గ్రామంలో ప్రజాఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లను పట్టించుకోలేదని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో 3500 ఇందిరమ్మ ఇళ్ళ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రూ. 500లకే సిలెండర్ అందిస్తుందని మిగిలిన పథకాలను త్వరలోనే ప్రజలకు అందేలా చుస్తామని అన్నారు. అనంతరం దూలురు గ్రామంలో పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలి కుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని టీకాలు పంపిణీ చేశారు. పాలు అభివృద్ధి కార్యక్రమాలని ప్రారంభించి ప్రజాఆశీర్వాద సభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, కాంగ్రెస్ నాయకులు పులి హరిప్రసాద్, వెలిచాల సత్యనారాయణ, వేగ్యారపు శ్రీహరి, అల్లూరి దేవారెడ్డి, ఎన్నారై దేవ్ యాదవ్, మల్లేష్ యాదవ్, చెదలు సత్యనారాయణ, కట్ట శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, వంశీ, పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ అంకం శ్రీనివాస్, వెటర్నరీ వైద్యాధికారి దివ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



## పోరండ్ల, లక్ష్మీపూర్, పొలాస సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల రూరల్, మార్చి 15 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలంలోని 16 మార్చి శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 33/11 కేవీ ఫోరండ్ల సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కేవీ పొలాసలో మరమ్మతులు ఉన్నందున ఫోరండ్ల, బాలపల్లి, కన్నాపూర్, హన్మజిపేట, కండ్లపల్లి, పొలాస, గుల్లపేట, మరియు అనంతరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. మరియు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు 33/11 కేవీ లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరధిలోని లక్ష్మీపూర్, జాబితపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున వినియోగదారులు సహకరించగలరని ఏఈ బి. సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కాంగ్రెస్ ఫిషర్మేన్ మండలాధ్యక్షుడి నియామకం

కథలాపూర్, మార్చి 15(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ మండల అధ్యక్షుడిగా రాష్ట్ర చైర్మెన్ మెట్టు సాయి కృష్ణ ఆదేశాల మేరకు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన దొప్పల రాజును నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ జిల్లా చైర్మెన్ తోపారపు రజినీకాంత్ ఉత్తర్వులు జారి చేశారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. గంగపుత్రులు అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. తన నియామకానికి కృషి చేసిన కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకం పత్రాన్ని అందజేసిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల టౌన్, మార్చి 15 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత వద్ద డ్రైవర్ గా పని చేసిన మోహిజ్ ప్రమాదవశాత్తు మరణించిగా కారుణ్య నియామకం ద్వారా మోహిజ్ సతీమణికి విద్యార్హత లకు అనుగుణంగా సర్టిఫికెట్స్ అన్ని త్వరితగతిన పరిశీలన చేయించి ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ గా నియామకము ఉత్తర్వు లను జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అందజేశారు. జెడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ మరియు జిల్లా పరిషత్ ఉద్యోగుల సహకారంతో 3 లక్షల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డిప్యూటీ సీఈఓ రఘువరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చ్చిన మాటకు కట్టుబడిగా అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు

**కేకే మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**

గంభీరావుపేట మార్చి 15 (ప్రజాజ్యోతి) : గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసెలగూడెం కాలనీలో అంబేద్కర్ నూతన భవన నిర్మాణానికి గత ప్రభుత్వం భూమి పూజ చేసి నిధులు మంజూరు చేయకపోవడంతో. నిరసనకు దిగిన కాలనీవాసులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి 100 రోజుల్లోనే అంబేద్కర్ నూతన భవనానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నిరసన విరమింప చేశారు. నేడు ఇచ్చిన మాటను తప్పకుండా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కృషితో దోసల గూడెం కాలనీవాసుల న్యాయమైన డిమాండ్ను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాల నీవాసులు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ కు ప్రత్యేక ధన్య వాదాలు తెలియ జేశారు.



# జిడికె వన్ ఇంక్లైన్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**గని మేనేజర్ కు ఏఐటియుసి వినతి**

గోదావరిఖని, మార్చి 15 (ప్రజా జ్యోతి) సింగరేణి ఆర్జీ వన్ జిడికె వన్ ఇంక్లైన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) విజ్ఞప్తి చేసింది. శుక్రవారం యూనియన్ నాయకులు కార్యకర్తలు ఆర్ జీవన్ జీడీకే వన్ ఇంక్లైన్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు . వన్ ఇంక్లైన్ లో కార్మికులు సర్ఫేస్ వరకు మ్యాన్ రైడింగ్ లేకపోవ డంతో గని పైకి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, సర్ఫేస్ మ్యాన్ రైడింగ్ ఏర్పాటు చేయాలని, గని లో ప్రస్తుతం ఉన్న ఎస్.డి.ఎల్ యంత్రాలు పూర్తిగా చెడిపోయి ఉత్పత్తి కి ఆటంకం కలుగుతుందని, వాటిని తొలగించి కొత్త ఎస్.డి.ఎల్. లను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ప్రస్తుతం ఉన్న సైకిల్ షెడ్ సరి పోవడం లేదని, అదనంగా షెడ్ ఏర్పాటు చేయాలని,



వివిధ వృత్తుల్లో పని చేస్తున్న వారికి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని, కొత్తగా గదులు నిర్మించా లని, వారి సెల్ ఫోన్ లను భద్రపరిచేందుకు లాకర్ లను ఏర్పాటు చేయాలని, మహిళా కార్మికులకు రెస్ట్,వాష్ ఏర్పాటు చేయాలని, మ్యాన్ వేలో మస్టర్ పడే దగ్గర డిస్ప్లే బోర్డులు పెట్టించాలని, అండర్ మేనేజర్ రూము నుండి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వరకు రోడ్డు వేయాలని, క్యాంటీన్ ముందు ఉన్న వాటర్ ట్యాంక్ ను కొత్తగా నిర్మించాలని,ఇసుక బంకర్ ల సమస్యను పరిష్కరించా లని, క్యాంటీన్లో టిఫిన్స్ ఫస్ట్ షిఫ్ట్ లో ఉన్న విధంగా సెకండ్ షిఫ్ట్ లో కూడా ఏర్పాటు చేయాలని, స్టవింగ్ చేసే మెటీరియల్ క్వాలిటీ మెరుగు పరిచి జామ్ కాకుండా, బారికేడ్లు పగల కుండా చూడాలని, జిడికె వన్ ఇంక్లయిన్ మెయిన్ గేటు నుండి వన్ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జి వరకు ఉన్న రోడ్డు డ్యామేజ్ అయిందని ,కొత్త రోడ్డు వేయాలని వినతిపత్రంలో కోరారు.అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అంద జేసిన వారిలో ఉప ప్రధాన కార్యదర్శి మద్దె ఎల్లా గౌడ్, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, పిట్ సెక్రెటరీ మానాల శ్రీనివాస్, నాయకులు సిర్ర మల్లికార్జున్, సంపత్ రావు, నగేశ్, వొల్లాల మల్లయ్య, శేశాల మల్లయ్య ఉన్నారు.

# 10వ తరగతి విద్యార్థులు ఆందోళన

**చెందకుండా పరీక్షలు రాయాలి**
**సింగరేణి ఆర్ జీవన్ ఏజీఎం లక్ష్మీనారాయణ**

గోదావరిఖని, మార్చి 14 (ప్రజా జ్యోతి) టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి ఆందోళన లకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సింగరేణి ఆర్ జీవన్ ఏజీఎం లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం సెక్టర్ -2 సింగరేణి హై స్కూల్ లో 10వ తరగతి పరిక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యా ర్థులకు కరస్పాండెంట్, ఏజీఎం పర్సనల్ సి.హెచ్. లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా హాల్ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి పరీక్షలకు హాజరు కానున్న 49 మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదివి పరిక్షలు రాసి స్కూల్ కు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షిం చారు.ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయి కి వెళ్లాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాసే వారు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని,ఆందోళన చెందకుండా



ప్రశాంతగా ఉంటు చదువుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం బి.శ్రీనివాస్ రావు, ఉపా ధ్యాయులు స్వర్ణలత, శశికళ, శ్రీ లత, హెచ్ సి భా,సు జాత, శోభా రాణి, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

# అభివృద్దే నా ఎజెండా -సంక్షేమమే నా అభిమతం

**పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**
**పట్టణ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తాం - మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**

జగిత్యాల టూన్, మార్చి 15 (ప్రజాజ్యోతి): అభివృద్దే నా ఎజెండా.. సంక్షేమమే నా అభిమతం.. అభివృద్ది సంక్షేమం కోసం రాజీ పడేదే లేదని కరీంనగర్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో అభివృద్ది సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 2వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ల హరీష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ సమగ్రాభివృద్దే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్ని రంగాల్లో జగిత్యాలను అభివృద్ది పథంలో తీసుకువెళ్తు మని దీనికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేస్తు న్నానని దీనికి ప్రజల ఆశీర్వాదం కావాలని జీవన్ రెడ్డి





అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు జగిత్యాల పట్టణాన్ని నిర్మాణాత్మకంగా అభివృద్ది చేశామని అసలు జగిత్యాల అభివృద్దికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని రాబోయే ఎంపీ ఎన్నికల్లో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేది కాంగ్రెస్ పార్టీని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని జ్యోతి అన్నారు. జగి త్యాలలో అభివృద్ది పనులను త్వరలోనే చేపడతామని అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని చైర్పర్సన్ జ్యోతి అన్నారు. ప్రభుత్వం అభివృద్దికి ప్రాధాన్యతనిస్తుందని ప్రతీ వార్డులో అభివృద్ది చేసి ఆదర్శ వార్డులుగా తీర్చిది ద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ది సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయలక్ష్మి, గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బండ శంకర్, దుర్గయ్య, కొత్త మోహన్, అడెపు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ఓటు హక్కు ను తప్పనిసరి వినియోగించుకోవాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**

గోదావరిఖని, మార్చి 14 (ప్రజా జ్యోతి) రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఓటరు ఓటు హక్కు ను తప్పనిసరి వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోదావరిఖని అశోక్ నగర్ లోని జిల్లా పరిషత్ ( బాలికల) ఉన్నత పాఠశాల లో ఎన్నికల కమీషన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సందర్భంగా కమిషనర్ విద్యార్థులనుద్దే శించి మాట్లాడారు.రానున్న పార్లమెంట్ ఎన్నిక ల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి విద్యార్థి తమ




తల్లిదండ్రులను చైతన్య పరచాలని సూచించారు. ఓటు హక్కు వినియోగిం చుకుంటామని ప్రతిజ్ఞ చేయడానికి ఉద్దే శించిన సంకల్ప పత్రాలు తమ తల్లితం డ్రుల సంతకాలతో ప్రతి విద్యార్థి తీసుకు రావాలని కోరారు. మత , జాతి , కుల , వర్గ , బాష ప్రేరేపణలకు , ఇతర ప్రలో భాలకు లొంగకుండా స్వేచ్ఛగా , నిష్పక్ష పాతంగా, నిజాయితీగా ఓటు వేయాలని, ఓటు హక్కు ఉన్న తమ కుటుంబ సభ్యులకు సూచించాలన్నారు.

# బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ముందుకెళ్తుంది

**బీసీ వర్గ బిడ్డలకు సేవ చేసేందుకు ముందుంటా**
**వెనుకబడిన కులాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యం**
**నారాయణపూర్ కాల్వ పనులు పూర్తి చేయిస్తా**
**రైతుల ఇబ్బందులు తీరుస్తాం**
**తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు**
**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**







కరీంనగర్, మార్చి 15, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పట్టణం లోని ఇందిరా గార్డెన్స్ లో కరీంనగర్ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ కుల గణన కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కుల సంఘాల ఐక్యవేదిక సభకు వైద్యుల అంజన్ కుమార్ ఆహ్వాన కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించగా, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేసిన వివిధ బీసీ కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. బలహీన వర్గాల మంత్రిగా ఇక్కడకి వచ్చానని, మరింత ముందుకు తనని నడపాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరిగేల మా ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుం దన్నారు. ప్రతి కుటుంబంలో విద్యకు మరింత ప్రధాన్యత ఇస్తే ఆ కుటుంబం మరింత ఎదుగుతుంది.. తల్లిదండ్రులు ఒక పూట తిన్న తినకపోయినా తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించడంలో తల్లిదండ్రులు అత్యంత బాధ్యతగా వ్యవహ రించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని రెండు చేతులతో దండం పెట్టి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. బలహీన వర్గాల బిడ్డగా కుల వృత్తులకు మరింత అభివృద్ధి జరగడానికి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసామని, గతంలో ఉన్న కార్పొరేషన్లు యధావిధిగా కొనసాగుతాయి, వీటిపై అపోహలు వద్దన్నారు. కుల వృత్తులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి ఆధునాతన సౌకర్యాలతో వృత్తులను మోడర్న్ గా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16 కార్పొరేషన్ ల ఏర్పాటు తొలి అడుగు.. కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా బలోపేతం అవడం పై మరింత ముందుకు పోతామన్నారు. కార్పొరేషన్ లు గత ప్రభుత్వం మాదిరి ఉత్సవ విగ్రహాలుగా మారవు.. వాటికి అత్యధికంగా నిధులు కేటాయించి వృద్ధిలోకి తీసుకువస్తామ న్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్పొరేషన్ ల పై కూడా కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నా రని, అది సరైనది కాదని కాదన్నారు. మేమెంతో మాకాంతా అన్న నినాదంతో బీసీ కుల గణన తీర్మానం చేసుకున్నామ న్నారు. దీని ద్వారా బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుంద న్నారు. మన వర్గాలు రాజకీయంగా , సామాజికంగా, ఆర్థికంగా వృద్ధి చెందాలంటే ఐక్యంగా ఉండాలి. అని మంత్రి పొన్నం తన సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఏ కిరణ్ కుమార్, కేశి పెద్ది శ్రీధర్ రాజు, మెతుకు సత్యం, మడుపు మోహన చారి, నాంపల్లి శ్రీనివాస్, వీర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణపూర్ కాల్వ పనులు పూర్తి చేయిస్తా

ఉప్పర మల్యాలలో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శుక్రవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకు స్థాపన చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాల్వ పనులను పూర్తి చేయించి రైతుల ఇబ్బందులను తీరుస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. శుక్రవారం గంగాధర్ మండలం ఉప్పర మల్యాల గ్రామంలో రూ.1.76 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నారాయణపూర్ ప్రాజెక్టు కాల్వ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. త్వరలో కాల్వ పనులు ప్రారంభించి రైతుల సాగునీటి కష్టాలను తీరుస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నదని, వారి కష్టాలు తీర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కరువును కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని కొందరు మూర్ఖులు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యానికి రాజకీయం అంటగ ట్టడం వారి సంకుచిత బుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను గమనిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. అలాగే గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని, ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో కే మహేశ్వర్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వీ గంగాధర్, వైస్ ఎంపీపీ రాజగోపాల్, ఎంపిటిసి జమున నగేశ్, ఎంపీడీవో మల్హోత్రా, తహసిల్దార్ శ్రీనివాస్, డీఈలు తిరుపతి, చంద్రయ్య, ఏడీలు సత్యనారాయణ, అంజయ్య ఏఈలు సవాయి నాయక్, శ్రీధర్, ప్రజా ప్రతిని ధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట వారసంత కాంట్రాక్టు 40 లక్షలు

జమ్మికుంట,మార్చి15( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంత పశువుల, గొర్రెల, మేకల, తాయ్-బజార్ అంగడి ఫీజులు 2024-25 ఆర్థిక సంవత్సరానికి వసూలు చేయుటకు శుక్రవారం ఉదయం 11 : 30 లకు మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కమిష నర్ ఎండి ఆయాజ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వ హించగా మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం 21 మంది డిడిలు సమర్పించగా, వేలం పాటలో మాత్రం 17 మంది మాత్రమే పాల్గొనగా ముద్రవేన శంకర్ అత్యధికంగా వేలం పాడి 40,16,000లకు కాంట్రాక్టు పొందినారు.. గత సంవత్సరం 2023-24 ఆర్థిక సంవత్సరానికి 37 లక్షల 65 వేలకు కాంట్రాక్టు పోగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 40 లక్షల 16వేలకు కాంట్రాక్టు దక్కించుకున్నారు.. ఇట్టి బహిరంగ వేలం కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ ఆర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బోళ్ల సదానందం పాల్గొన్నారు.



## సివిల్స్ పరీక్షలకు మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**జిల్లా మైనార్టీ అధికారి ఆర్ వి రాధాబాయి**

సిరిసిల్ల, మార్చి 15, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2025 2024-2025 (100) మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ అధికారి ఆర్ వి రాధాబాయి తెలిపారు. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 05 శాతం సీట్ల కేటాయించనుందన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటి సారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు ఇవ్వాల్సివుంటుందని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందన్నారు. తల్లి తండ్రుల/సంరక్షకుల వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ.5.00 లక్షలకు మించకూడదని, యుపిఎస్సి (సి.ఎస్.ఎ.టి-2024) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల ద్వారా మార్చి 15 నుండి ఆన్లైన్ 'సెట్.సీజీజీ.గావ్.ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడానికి ఏప్రిల్ 12, 28న ప్రవేశ పరీక్ష ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు అన్ని జిల్లా కేంద్రము లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వ హించబడునని అన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనా రిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర చుకోవాలని జిల్లా మైనార్టీ అధికారి ఆర్ వి రాధాబాయి పేర్కొన్నారు.

## రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



ముస్తాబాద్ మార్చి 15(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన టువంటి మంత్రిమండలి సమావేశంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్ర మాన్ని యుత్ అధ్యక్షులు గుడికందుల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గిందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యూత్ సభ్యులు తినేటి రామ్ రెడ్డి, తినేటి భగత్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు బొందుగుల దేవరెడ్డి,నిమ్మ దేవరెడ్డి,నిమ్మ మాధవరెడ్డి, వంగ మోహన్ రెడ్డి,ఐనేని వెంకటరెడ్డి,ఐనేని అంజిరెడ్డి, ఐనేని బాల్ రెడ్డి,పెండ్యాల నారా యణరెడ్డి,తాటి పెల్లి పద్మారెడ్డి,కనమేని శ్రీనివాస్ రెడ్డి,పెండ్యాల మహేందర్ రెడ్డి,మంద ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

సిరిసిల్ల, మార్చి 15, (ప్రజాజ్యోతి): డీఎస్పీ అధినేత విశారదన్ మహారాజ్ పై బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన అహం కారపూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ డీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పరిణతి లేని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గూండా గిరి పోకడలతో తన స్వార్థపూరిత వ్యక్తిగత ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నారని బహుజన వర్గాలను వంచించా రని, ఇది తప్పుడు విధానమని విమర్శించారు. కాన్సీరామ్ ఉద్యమాన్ని నిబద్ధ తతో ముందుకు తీసుకెళ్తున్న డీఎస్పీ అధినేత విషయాలు మహారాజ్ పై వ్యక్తిగ తంగా, కక్షపూరితంగా మాటల దాడి చేసి తన నైతికతను కోల్పోయారని అన్నారు. యుద్ధ ప్రతిపాదికన మీడియా సమక్షంలో వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో తన ఓటమి కోసం పనిచేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు పరమేశ్వరి మహారాణి, అంజి, బాబు, సురేష్, వెంకటేష్, ప్రణయ్ లు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తే మట్టేలు వితరణ

ముస్తాబాద్ మార్చి 15 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికు రాలుగా పనిచేస్తున్న నల్ల మల్లవ్వ అశోక్ ల కూతురు పూజిత వివాహం శనివారం ఉన్నందున ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు పుస్తే మట్టేలను పంపించారు. అట్టి పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్క మల్లయ్య, మిడిదొడ్డి శరయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ బద్దిపడిగే నందు, బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక రాజు,సుంచు గణేష్,శీలం వెంకటేష్,రాజు,సుదర్శన్ లు అందించారు.ఎంపీపీ జనగామ శరత్ రావుకు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ శాఖ కల్చరల్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో రెండు బహుమతులు పొందిన మడిపల్లి గ్రామ వాసి





జమ్మికుంట, మార్చి15( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ నిర్వహించిన కల్చరర్ పోటీలలో జమ్మికుంట మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య రాష్ట్రస్థాయిలో రెండు బహుమతులను గెలుపొందారు..తెలంగాణ ట్రాన్స్కో డిస్కం ఇంటర్ సర్కిల్ కల్చరల్ ఈవెంట్ లో మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య విద్యుత్ శాఖ లో ఉద్యోగం చేస్తూ కల్చరల్ ఆక్టివిటీస్ లో పాల్గొన్నారు.. రాష్ట్ర స్థాయిలో మోనో ఆక్షన్ ఈవెంట్ లో మొదటి బహుమతి అందుకున్నారు.. ఫ్యాన్సీ డ్రెస్ స్టేట్ లెవెల్ లో మూడవ బహుమతి అందుకున్నారు..కాగా ఈ సంవత్సరం రెండు బహుమతులు గెలుపొందారు.. ఇందుకు గాను గ్రామ ప్రజలు తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సూపరిండెట్ ఇంజనీర్ యాదగిరి, శ్రీకాంత్, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీలత, స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఆఫీసర్ జగన్నాథ్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ఎన్నికల అధికారిగా కె. విద్యాసాగర్ రావు**

వేములవాడ, మార్చి 15, (ప్రజాజ్యోతి): వేములవాడ కోర్టులో అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలకు శుక్రవారం ఎన్నికల అధికారి కె.విద్యాసాగర్ రావు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల అధికారిగా కె.విద్యాసాగర్ రావు ను నియమిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంటరాజు, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ వేములవాడ న్యాయవాదుల ఎన్నికలు నిర్వహించడానికి నామినేషన్లు ఈనెల 18 నుండి 20 వరకు స్వీకరిస్తున్నట్లు, పరిశీలన 21, విత్ డ్రా, అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ 22వ తేదీన, పోలింగ్, కౌంటింగ్ 28న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు న్యాయవాదులు ఆయా పదవులకు స ంబ ంధించిన దరఖాస్తు రుసుము వివరాలను బార్ అ సోసియేష న్ నోటీసు బోర్డులో అ ంటించిన ట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు రుసుము చెల్లించి ఎన్నికల్లో పోటీ చేయు న్యాయ వాదులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.




**జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్**

# పెద్దపల్లి పాలకమండలి ఎన్నికలు నిర్వహణ

**బి.రామ్మోహన్ ఎన్నికల అధికారి**
**మార్చి 23న పాలకమండలి ఎన్నికలు నిర్వహణ**
**మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు స్వీకరణ**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి -15: పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రి. నెం. పి -52) యొక్క పాలకమండలి ఎన్నికలను మార్చి 23న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ సూచన మేరకు మార్చి 23 న రహస్య బ్యాలెట్ పద్ధతిన జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం లిమిటెడ్ యొక్క పాలకమండలి ఎన్నికలను నిర్వహించుటకు తనను ఎన్నికల అధికారిగా నియమించినట్లు జిల్లా సహకార అధికారి కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రర్,ఆడిట్ అధికారి బి.రామ్మోహన్ తెలిపారు. మార్చి 23న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఈ ఎన్నికలో మొత్తం 11 జనరల్ క్యాటగిరి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి కూనారం రోడ్డులోని నందన గార్డెన్ లో మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు స్వీకరణ ఉంటుందని, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారు వెయ్యి రూపాయలు, వెనకబడిన తరగతుల వారు రెండు వేలు జనరల్ క్యాటగిరీ వాళ్ళు 4 వేల రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 1-30 నుండి 3-00 వరకు నామినేషన్లు పరిశీలించి అర్హమైన నామినేషన్ ల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ లు ఉపసంహరణ చేసుకోవచ్చని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హమైన తుది జాబితా, ఎన్నికల చిహ్నాలు ప్రకటించ నున్నట్లు తెలిపారు. మొత్తం స్థానాలకు మించి అర్హమైన నామినేషన్లు దాఖలు కానీ సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లు మార్చి 19న ప్రకటించడం జరుగుతుందని, పోటీ ఉన్నప్పుడు మార్చి 23న నందన గార్డెన్ లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి, మధ్యాహ్నం 3 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రైస్ నైపుణ్యా శిక్షణ కేంద్రంని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆర్ఎస్ చిత్రు**

మెట్ పల్లి, మార్చి 15, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, రురల్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్కిల్ ఎంపవర్ మెంట్ వారి ఆధ్వర్యంలో ముస్లిమ్ మైనారిటీ యువతకు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులో నైపుణ్య శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిధిగా జగిత్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్ ఎస్ చిత్రు హాజరై, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ చిత్రు మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం నుండి నైపుణ్య శిక్షణ కోసం మంచి ప్రోత్సాహకం లభిస్తుంది అని, మన జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కూడా మైనారిటీ యువత ఉపాధి కల్పన విషయంలో ఎంతో కృషి చేస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను నిరుద్యోగ ముస్లిమ్ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని ఉపాధి మార్గాలు విస్తృతం చేసుకోవాలని కోరారు. శిక్షణ కేంద్రం సౌకర్యాలు చాలా బాగున్నాయి అని ప్రశంసించారు. ఈప్రాంత యువతకు ఇలాగే మరిన్ని నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందించాలని నిర్వాహకులను కోరారు. అనంతరం జనరల్ డ్యూటీ అసిస్టెంట్ ల్యాబ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు వివిధ అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నిర్వహకులు మర్యాదపూర్వకంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ ధరనిదర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# సాదాసీదాగా సాగిన మండల పరిషత్ సమావేశం

**సాగునీటి పై సాగిన ప్రధాన చర్చ**

మంథని, మార్చి 15 (ప్రజాజ్యోతి) శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ సమావేశం ఎంపీపీ కొండ శంకర్ అధ్యక్షతన జరిగింది. వేసంగి పంటకు సాగునీటి సరఫరా పట్ల అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్ పట్టుబట్టారు. దీనిపై ఇరిగేషన్ బోర్డు డిఈ రమేష్ తాము శాఖ పరమైన చర్యలు తీసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గతంలోనే తాము మెట్ట పంటలు వేసుకోవాలని రైతులకు తెలిపినట్లు వివరణ ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంథని ఎమ్మెల్యే ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపడంతో మంథని నియోజక వర్గానికి, మంథని మండలానికి మహర్దశ పట్టనున్నదని అన్నారు. మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మంథని మండలం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి గౌతమేశ్వర దేవాలయం వద్ద గోదావరిపై రూ. 120 కోట్లతో వంతెన నిర్మాణం,ఆరెంద, దామర కుంట మానేరు పై బ్రిడ్జి నిర్మాణానికి, రోడ్ల విస్తరణకు నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో పాటు కొన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. అభయహస్తం పథకంలోని ఆరు గ్యారెంటీలతోపాటు మంథని మండలాన్ని సుందరీకరించుటకు మంత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. సాగునీటి ఎద్దడి విషయమై సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించి పంపనున్నట్లు తెలిపారు. సమావేశం సాఫీగా జరిగేందుకు సహకరించిన ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులకు, సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ కొండా శంకర్ తో పాటు పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ డబ్ల్యు ఎస్,డి ఈ రాజ్ కుమార్ ఆర్ అండ్ బి, డిఈ, ఐ బి, డి ఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

మానకొండూర్, మార్చ్ 16(ప్రజాజ్యోతి మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో పలువురు దాతలు పాఠశాల అభివృద్ధి కోసం చేయూతను ప్రకటించారు. పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం కొరకు పూర్వ విద్యార్థి డా. కన్నా వెంకన్న (యు.ఎస్.ఎ) లక్ష రూపాయలు అందజేయనున్నట్లు ప్రకటించారు.1988-89 విద్యార్థులు పాఠశాల 30 వేల రూపాయలతో కార్యక్రమాల వేదిక నిర్మిస్తామని, వార్షికోత్సవ ఖర్చులకు 5000 నగదు అందించారు. అదేవిధంగా 2000-01 పూర్వ విద్యార్థులు రూ.10000నగదును ప్రధానోపాధ్యాయులకు వేదికపైక అందజేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధిస్తే రూ. 2000 చొప్పున నగదు బహుమతి అందజేస్తానని వంగల శ్రీధర్ ప్రకటించారు. పూర్వ విద్యార్థులు పాఠశాల పై చూపెడుతున్న దాతృత్వానికి, అభిమానానికి ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి ,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఎంఈఓ మధుసూదనా చారి , పూర్వ విద్యార్థి అధ్యక్షులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పేదింటి పెళ్ళికి కౌన్సిలర్ కల్లూరి రాజు చేయూత

సిరిసిల్ల, మార్చి 15, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లో నిరుపేద కుటుంబానికి కౌన్సిలర్ కల్లూరి రాజు చేయూత అందించారు. పేద కుటుంబానికి చెందిన చిలుక కృష్ణహరి-సత్తవ్వ కూతురు వర్ష(యమున) వివాహం శనివారం జరగనుంది. దీంతో వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న కౌన్సిలర్ కల్లూరి రాజు శుక్రవారం వారికి 50 కిలోల బియ్యం అందించారు. నూతన వధువును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వధువు బంధువులు కౌన్సిలర్ కల్లూరి రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఎర్రం(బస్సు) మల్లయ్య, బొల్లి అంబాదాస్,కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, గడ్డం శంకర్, వడ్ల నారాయణ, హోటల్ భాను, వధువు బంధువులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



సిరిసిల్ల, మార్చి 15, (ప్రజాజ్యోతి): కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులు విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆకాంక్షించారు. విధి నిర్వహణలో చనిపోయిన ఇద్దరు వీఆర్ఓల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల పత్రాల ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో శుక్రవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఆర్. సరస్వతి, టీ. శివ ఉన్నారు. ఇక్కడ కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పథకాలతో లక్షలాది ప్రజలకు లబ్ధి

గోదావరిఖని, మార్చి 15 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో కోట్లాది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు శిలారపు పర్వతాలు అన్నారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ 46 డివిజన్ కాకతీయ నగర్ లో బీజేపీ చేపట్టిన ఓబీసీ సామాజిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఓబీసీ ల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని విశ్వకర్మ యోజన ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ది పొందారని, ఉజ్వల యోజన ద్వారా లక్షలాది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశారని తెలిపారు. ముస్లిం మహిళలల కోసం ట్రిబుల్ తలాక్ రద్దు చేశారని, మహిళ రిజర్వేషన్ అయోధ్య లాంటి సమస్యలు మోది పరిష్కరించారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారి మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ అడ్డగుంటపల్లి జోన్ మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, మహిళ మోర్చా రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు సోమారపు లావణ్య, రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్,నాయకులు పంగ రవి గాండ్ల స్వరూప,వడ్డేపల్లి సదానందం,మాతంగి వరుణ్ పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ నివారించకపోతే మనుగడ ప్రశ్నార్థకం

**డి.ఈ.ఓ. - డి.మాధవి**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) మార్చి -15: ప్లాస్టిక్ (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ) ను సాధ్యమైనంతవరకు నివారించకపోతే భవిష్యత్తులో మానవ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి అన్నారు. శుక్రవారం రోజున జిల్లా విద్యాశాఖ, నేషనల్ గ్రీన్ కోర్ ఎన్.జి.సి. (జాతీయ హరిత దళం) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాటిక (డ్రామా), ఏకపాత్రాభినయం పోటీలు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ, గతంలో బట్ట సంచులు, స్టీల్,రాగి డబ్బాలు, మట్టి పాత్రలు వాడేవారని అప్పటి వారంతా ఆరోగ్యంగా ఉండి జీవితాన్ని ఆనందంగా గడిపారని, ఆ పరిస్థితులు తిరిగి రావాలన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ కారణంగా చిన్నపిల్లలు మొదలు పెద్దవారి వరకు ఎన్నో రుగ్మతలకు లోనవుతున్నారని,పర్యావరణం కాలుష్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు నాటక ప్రదర్శన, ఏకపాత్రాభి నయం ద్వారా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శిస్తూ సమాజానికి ఒక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, ఎన్జీసీ జాతీయ హరిత దళం స్టేట్ ప్రాజెక్టు అధికారి బి.విద్యాసాగర్, జిల్లా జాతీయ హరిత దళం సమన్వయ అధికారి గుళ్ళ అంజన్ కుమార్, జిల్లా సెక్టోరియల్ అధికారులు ఐ.విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, జి.సి.డి.ఓ - కవిత, న్యాయ నిర్ణీతలుగా పి.సాధన, కే.మంజుల, కే.మహిపాల్ రెడ్డి, గైడ్ టీచర్స్, ఎన్.జి.సి., విద్యార్థినీ, విద్యార్థులు, సి.ఆర్.పిలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలించిన ఇసుక ట్రిప్పుల వేలం పాట

**20 ట్రాక్టర్ ట్రిప్పులు వేలం**
**ఇల్లందకుంట తహశీల్దార్ రాణి**



జమ్మికుంట,మార్చి15( ప్రజా జ్యోతి): అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకోగా ఆ ఇసుకని మార్చి 22న వేలం వేస్తున్నట్లుగా ఇల్లందకుంట తహశీల్దార్ రాణి ఒక ప్రకటన లో తెలిపారు. ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ పెట్రోలింగ్ లో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్న క్రమంలో అక్రమంగా తరలిస్తున్న 20 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుని ఇల్లందకుంట మండలం వంతడుపుల గ్రామంలో, జమ్మికుంట మండలం దుబ్బమల్లన్న దేవాలయ ప్రాంగణంలో నిల్వచేశారని తెలిపారు.అట్టి ఇసుక ని తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఈనెల 22న వేలం వేస్తున్నారని, ఇందుకుగాను మార్చి 22లోపు ధరావత్ సొమ్ము ని తహశీల్దార్ ఇల్లందకుంట పేరున డిడి రుపేనా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. ఒక ట్రాక్టర్ ఇసుక ట్రిప్పు 1650 రూపాయలు కాగా,20 ట్రిప్పులకు 33వేల విలువ చేస్తుందని తెలిపారు.డిడి తీసిన వారు మాత్రమే వేలం పాల్గొనే అవకాశం ఉంటుందని తహశీల్దార్ రాణి తెలిపారు. 20 ఇసుక ట్రిప్పుల మొత్తాన్ని ఒకేలాటుగా వేలం వేయడం జరుగుతుందని అన్నారు.. ఎవరు ఎక్కువ మొత్తంలో వేలం పాడితే వారికే మొత్తం ఇసుక దక్కుతుందని అన్నారు.. వేలంలో ఇసుక పొందని వారికి వారి చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారని తెలిపారు.

# న్యూ మిలీనియం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**ఆటపాటల తో అలరించిన విద్యార్థుల నృత్యాలు**



జమ్మికుంట,మార్చి15( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల చైర్మన్ మునిపట్ల తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ, వీడిపోమంటూ పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ మున్సిపల్ తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఇతర విద్యార్థుల కు ఆదర్శంగా నిలవాలన్నారు.ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి పాఠశాల నుండి వెళ్తూ ఉంటారని మంచి ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులతో మంచి ర్యాంకులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షలన్నీ భయపడి రాయకుండా ఇష్టం తో రాయాలని సూచించారు. అనంతరం నృత్యాలతో, గీతాలతో, స్లామ్ పుస్తకాలతో, ఒకరికొకరు ఉండిపోయేలా విద్యార్థులు తమ తమ భావాలను వ్యక్తపరచుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ఉపాధ్యాయులు శంకర్ సారయ్య శ్రీధర్ రెడ్డి నవీన్ శ్రీనివాస్ రాజకుమార్ మోహన్ రమేష్ పూర్ణేందర్ దేవిక మానస రాజు రాధిక తదితరులు పాల్గొన్నారు.




# మరో ఇద్దరికి చూపును ప్రసాదించడం అభినందనీయం

**ఐటి కోర్ టీం సీఐ ప్రమోద్ రావు**




గోదావరిఖని, మార్చి 15 (ప్రజా జ్యోతి) మరణించిన తర్వాత కూడా నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపులు ప్రసాదించడం అభినందనీయమని పోలీస్ కమిషనరేట్ సీఐ ప్రసాద్ రావు అన్నారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కాశెట్టి రాజేశ్వరి(73) ఈ నెల 5న అనారోగ్యంతో గోదావరిఖని లోని జీజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. తల్లిని కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాదించడానికి, ఆమె నేత్రాలను పెద్ద కుమారుడు హెడ్ కానిస్టేబుల్ రాము-రాజశ్రీ, జర్నలిస్ట్ శివ-లక్ష్మి సునిత దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం నేత్రదాత సంస్మరణ సభను రొంపికుంట గ్రామంలో నిర్వహించారు. అనంతరం ప్రమోద్ రావు మాట్లాడారు.అన్ని దానాల కంటే నేత్రదానం గొప్ప దానమన్నారు.ప్రతి ఒక్కరు అపోహాలు వీడి నేత్ర, అవయవ దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నేత్రదాత కుమారులకు సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ద్వారా శాలువాలతో సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల అధ్యక్షుడు సానా రామకృష్ణ రెడ్డి, సదాశయ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు, జిల్లా స్వచ్ఛంద సంఘాల సలహాదారులు దాయానంద్ గాంధీ కమాన్ పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి శంకర్, గోదావరిఖని ప్రెస్ క్లబ్ కార్యదర్శి పందిళ్ల శ్యామ్ సుందర్, కోశాధికారి గడ్డం శ్యామ్, మాజీ సర్పంచులు కుందారపు రవి, కట్కం బాబు, మాజీ కానిస్టేబుల్ దేవి లక్ష్మీనర్సయ్య, ప్రతినిధులు బాణయ్య, పెద్దెల్లి ప్రకాష్, రాజన్న, కుమార్, ప్రసాద్, సురభి, నాగరాజు పాల్గొన్నారు.

## మల్యాల కాచారం రోడ్డుకు 25 కోట్లు

మల్యాల, మార్చ్ 15 (ప్రజాజ్యోతి) : మల్యాల నుండి నూకపెల్లి,రామన్నపేట గ్రామాల మీదుగా కాచపల్లి వరకు మొత్తం 11.7 కి.మీల రోడ్డు నిర్మాణానికి కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల(సిఆర్ఐఎఫ్) నిధి కింద 25 కోట్లు మంజూరు చేశారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రతిపాదనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4 రహదారుల నిర్మాణానికి రూ.107 కోట్లను కేంద్ర విడుదల చేసింది.పార్లమెంట్ పరిధిలో రోడ్ల నిర్మాణానికి కేంద్రం సీఆర్ఐఎఫ్ కింద నిధులు విడుదల చేయడంపట్ల బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



వేములవాడ, మార్చి 15, (ప్రజాజ్యోతి); కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో మరణించిన పంబాల భూమయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిశుక్రవారం పరామర్శించారు. వారి వెంట బైరగోని రాజేశం, మోయినొద్దిన్, ముష్కం గంగాధర్, షేక్ రహీమ్, సయ్యద్ షాదుల్, షేక్ యూసుఫ్, తిక్కల తేజ తదితరులు ఉన్నారు.

## ఎంపీ నిధులతో వడ్డెర సంఘానికి అభివృద్ధి పనులు



గంభీరావుపేట మార్చి 15 (ప్రజాజ్యోతి) : కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట గ్రామ వడ్డెర సంఘ అభివృద్ధి కొరకు మూడు లక్షల రూపాయల మంజూరు చేశారు. ఈరోజు సంఘ సభ్యుల నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బిజెపి నాయకులు గంట అశోక్, కొక్కు దేవేందర్, రాజిరెడ్డి దేవేందర్ ప్రసాద్ రెడ్డి సర్వతం కృష్ణ కాంత్ విగ్నేష్ రమేష్ , వడ్డెర సంఘ అధ్యక్షులు బోదాసు స్వామి ఉపాధ్యక్షులు బాలకృష్ణ ఫీట్ల ఎల్లయ్య నర్సింలు నరసయ్య ఎల్లయ్య విష్ణు ప్రకాష్ కనకరాజు నారాయణ వెంకటేష్ రమేష్ షాదుల్ కుమార్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు,

## మండలంలో వరుస దొంగతనాల కలకలం

గంభీరావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి): మండలం లోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన జక్కుల మల్లేశం నిన్న అనగా 14 తేదీ రోజున ఉదయం 11 గంటలకు ఇంటికి తాళం వేసి అతడు తన భార్య పుష్పల ఇద్దరు కలిసి జనగామలోని వల్ల బంధువుల ఎంగేజ్మెంట్ కు వెళ్లారు తిరిగి ఈరోజు అనగా ఉదయం ఇంటికి రాగా ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంటి తలుపులు తాళం పగలగొట్టి గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడి 2 తులాల బంగారు నక్లెస్ 10,000 నగదు బీరువాలు తాళం పగలగొట్టి దొంగతనం చేసినారు, ఇదే గ్రామంలో పొన్నాల శ్రీదేవి ఇంట్లో, జక్కుల బాలవ్వ ఇంట్లో మఖజానా బేగం ఇంట్లో దొంగతనం చేసినారు అని వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

# పౌష్టికాహారం ప్రాధాన్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి-15 : పౌష్టికాహారం ప్రాధాన్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. శుక్రవారం ధర్మారం లోని అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, మనం రోజు తీసుకునే ఆహారంలో మంచి పోషక విలువలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సాధికారిత గురించి వివరించడం జరిగింది. అలాగే అంగన్వాడి సూపర్వైజర్ బ్రాండిన మాట్లాడుతూ ఈ పక్షం రోజుల యొక్క కార్యక్రమాలు వాటి యొక్క ముఖ్య ఉద్దేశం గురించి గర్భిణీలకు,బాలింత స్త్రీలకు వివరించారు. అనంతరం ధర్మారం జిల్లా పరిషత్, కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ఉన్నత విద్య, చైల్డ్ మ్యారేజెస్,హైజీన్,సేఫ్టీ అండ్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీమతి ఛాయాదేవి ఉపాధ్యాయులు రాజు అంగన్వాడీ టీచర్స్ కళావతి, భాగ్యలక్ష్మి,రమాదేవి, కస్తూర్బా ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మెడికల్ సూపర్వైజర్ విజయ లలిత, ఆశకార్యకర్త లావణ్య,విద్యార్థులు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లి లో సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



శంకరపట్నం, మార్చ్ 16 (ప్రజాజ్యోతి) పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఎన్నికలు కొనసాగేలా సాయుధ బలగాలు, ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామని భరోసా కల్పిస్తూ మండలంలోని మెట్పల్లి గ్రామంలో శుక్రవారం హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాల కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఆటంకాలు అవాంఛనీయ సంఘటనలు ఆందోళనలు నెలకొల్పే సమస్యాత్మక వ్యక్తులను గ్రామాలను గుర్తిస్తామని తెలిపారు. రాజకీయ నాయకులు వస్తూపోతూ ఉంటారు. అలాగే పార్టీలు మారుతుంటారు. దీనిని అవకాశం గా తీసుకొని తమ అభిమానాన్ని చాటుకొనుటకు సోషల్ మీడియాలో వ్యతిరేక వ్యాఖ్యాన పోస్టులు పెడితే క్రిమినల్ కేసులు నమోదు చేయబడి పోలీసు రికార్డుల్లో చిరకాలం నిలిచి పోతారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రతిసారి తమని విచారించి, బైండోవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. కనుక ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం, పోలీస్ సిబ్బంది, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టె మధు, మందాడి శ్రీనివాసరెడ్డి, సదానందం, పిఎసిఎస్ డైరెక్టర్ ఐలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



జమ్మికుంట,మార్చి15( ప్రజా జ్యోతి): రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పాత కార్యవర్గం యొక్క కాల పరిమితి ముగిసినందున, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసరి రాజేశ్వర రావు, కార్యదర్శిగా మొహమ్మద్ మొయినుద్దీన్, కార్యనిర్వాహక అధ్యక్షుని గా టీ వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శిగా శీలం మల్లేశం, సహాయ కార్యదర్శులుగా పరశురాములు, మొగిలి, సమ్మయ్య, సారంగపాణి, రాంచందర్, రాజయ్య కోశాధికారిగా విద్యాసాగర్, సహాయ కోశాధికారిగా ఎండి ఖాదర్ ఖాన్ గౌరవ సలహాదారులుగా జి చంద్రయ్య, మాణిక్యాలరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో దాదాపు 80 మంది సభ్యులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దాసరి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్స్ అందరికీ అందుబాటులో ఉంటానని, వారికి కావలసిన మౌలిక సదుపాయాలు, బ్యాంక్ కార్యకలాపాలు గాని రైల్వే ఆసుపత్రిలో వైద్య సేవల విషయంలో గానీ తాను అందుబాటులో ఉండి సభ్యులందరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



శంకరపట్నం, మార్చి 15(ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. అనంతరం మాడ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై పోరాటం చేస్తున్నాము. అలాగే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలోనూ గత ప్రభుత్వం సైతం పట్టించుకోలేదని, కానీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గా ప్రభుత్వాన్ని స్థాపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచి సీఎం అయ్యాక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తూ సంఘం నాయకులతో కలిసి సీఎం తో పాటుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కోరెం రాజిరెడ్డి, చింతలపల్లి మాజీ సర్పంచ్ పల్లె పాపిరెడ్డి, మందాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కంకణాల రాం మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి ధర్మారెడ్డి బీసీ సంఘం నాయకులు చిట్టిబాబు రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్ ఉండదు

**తహసిల్దార్ జహీద్ పాషా**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి15: విద్యార్థులు చదువు పట్ల అశ్రద్ధ చేస్తే భవిష్యత్తు నాశనం అవుతుందని తహసిల్దార్ జహీద్ పాషా అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి 12 చదువుకుంటున్న విద్యార్థులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం రోజున సమావేశాన్ని నిర్వహించారు వారిచదువు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు పదో తరగతి ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రత్యేకంగా పారితోషకం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి చదువు చెప్పిన గురువులకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్ధిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు